# మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు

**● బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సుమన్ రెడ్డి**



**బయ్యారం/అక్టోబర్ 1(జర్నలిస్ట్ వార్త):** బయ్యారం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు సంకపల్లి సుమన్ రెడ్డి మండల ప్రజలకు దసరా పండుగ శుభాకాంక్షలు తెలిపారు.మనిషి తనలోని చెడు మీద నిత్యం పోరాటం చేస్తూ మంచి దిశగా విజయం సాధించాలనే జీవన తాత్వికతను విజయ దశమి మనకు తెలియజేస్తుందన్నారు.దసరా రోజు శు భసూచకంగా పాలపిట్టను దర్శించి జమ్మి వృక్షానికి పూజ చేసి,జమ్మి ఆకును బంగారంలా భావించి పెద్దలకు సమర్పించుకుని వారి ఆశీర్వాదం తీసుకోవడం ఆచారమని గుర్తు చేశారు.మండల ప్రజల జీవితాల్లో దసరా పండుగకు ప్రత్యేక స్థానం ఉందని,పరస్పర ప్రేమాభిమానాలను పంచుకోవడం ద్వారా దసరా పండుగ ప్రజల నడుమ సామాజిక సామరస్యం వెల్లువిరుస్తుందనీ ఈ సందర్భంగా సుమన్ రెడ్డి అన్నారు.